https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 7
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
గురువారం / సెప్టెంబర్ 22 / 2022
https://vijayamdaily.com

# సూదిగాళ్లు 'ఆ నలుగురే'

వివాహేతర సంబంధమే "ఇంజక్షన్ హత్య" కారణమని ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి తెలిపారు. జమాల్ సాహెబ్ హత్యలో మృతుని భార్య, ఆమె ప్రియుడు కలిసి హత్యకు ప్లాన్ చేశారని, మరో ఇద్దరు హత్య చేయగా, మరో ఇద్దరు సహకరించారని తెలిపారు. సోమవారం వల్లభి వద్ద జరిగిన ఇంజక్షన్ హత్య విషయంలో దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను గుర్తించి పట్టుకుని అరెస్టు చేశారు. ఈ మేరకు బుధవారం ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఏసీపీ బస్వారెడ్డి వివరాలను వెల్లడించారు











- ప్రియుడితో సుఖం కోసం భర్తను కడతేర్చిన భార్య
- ప్రియుడితో కలిసి హత్యకు ప్లాన్
- హత్య చేసిన ఆర్ఎంపీ, ట్రాక్టర్ డ్రైవర్
- సహకరించిన మరో ఇద్దరు
- ఆరుగురిపై కేసు నమోదు.. అరెస్టు..
- ప్రియుడి కోసం భర్తను చంపించిన భార్య
- పోలీసుల అదుపులో ఆరుగురు నిందితులు
- విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించిన ఏసీపీ బస్వారెడ్డి

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్):** ఖమ్మం జిల్లా చింతకాని మండలంలోని బొప్పారం గ్రామానికి చెందిన షేక్ జమాల్ సాహెబ్ ను ముదిగొండ మండలం బాణాపురం-వల్లభి గ్రామాల నడుమ పంట పొలాల సమీపంలో ఇంజక్షన్ ఇచ్చి హత్య చేసిన సంగతి తెలిసిందేని అన్నారు. ఈ విషయంపై ఏసీపీ బస్వారెడ్డి ఆధ్వర్యంలో నాలుగు పోలీసు బృంధాలు ధర్యాప్తు చేపట్టగా కుటుంబ సభ్యులపై అనుమానం వచ్చి వారి కదలికలపై ద్రుష్టి సారించామని తెలిపారు. ఈ క్రమంలో సెల్ పోన్ నెంబర్ ద్వారా, సీసీ కెమోరాల పుటేజీల ద్వారా అసలు నిందితులను గుర్తించామని తెలిపారు.

### అడ్డు తొలిగించుకునేందుకే భర్తను హత్యకు ప్లాన్ చేసిన భార్య

జమాల్ సాహెబ్ బొప్పారం గ్రామంలో వ్యవసాయం సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడని, ఆయన భార్య షేక్ ఇమాంబీ వ్యవసాయకూలీగా పనిచేస్తుందని, ఈ క్రమంలో నామారం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మోహన్ రావుతో వివాహేతర సంబంధం ఏర్పడినట్లు ఏసీపీ బస్వారెడ్డి తెలిపారు. ఈ క్రమంలో భర్త కొద్ది రోజులుగా హెచ్చరిస్తుండగా, తీరు మార్చుకోవాల్సిన ఆమె వారి బంధానికి అడ్డంగా ఉన్న భర్తను హత్య చేయాలని నిర్ణయించుకుందని అన్నారు. దీంతో భార్య షేక్ ఇమాంబీ, ఆమె ప్రియుడు మోహన్ రావు హత్యకు ప్లాన్ చేశారని తెలిపారు. మోహన్ రావు తన స్నేహితుడైన ట్రాక్టర్ డ్రైవర్ ను నర్సింశెట్టి వెంకటేశ్వర్లు కు విషయం చెప్పి ఆయన సహాయంతో నామారం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు బండి వెంకన్నను సంప్రదించారని, తన ప్రేమాయణం మొత్తం చెప్పి మనిషి చనిపోయే ఇంజక్షన్ కావాలని అడిగారని తెలిపారు. దీంతో రూ.5000 ఇస్తే ఇంజక్షన్ ఇస్తానని చెప్పడంతో

- మిగతా 2లో



# క్రిప్టో కరెన్సీతో రూ.70 లక్షలకు టోకరా

- పురుగుల మందు డబ్బాలు, పెట్రోల్ బాటిళ్లతో బాధితులు ఆందోళన
- అగ్రిమెంట్ గడువు తీరిన తిరిగి ఇవ్వని డబ్బులు
- భారీగా పెరగనున్న బాధితులు

**కామేపల్లి, సెప్టెంబర్ 21(విజయం న్యూస్):** క్రిప్టో కరెన్సీ పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తూ ఏకంగా రూ.70 లక్షలకు టోకరా పెట్టిన సంఘటన ఖమ్మం జిల్లాలోని కామేపల్లి మండలంలో వెలుగు చూసింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండలం పరిధిలోని కొత్త లింగాల గ్రామానికి చెందిన పాలె నాగేశ్వరరావు., ఖమ్మం చెందిన కొండ సత్యనారాయణ వద్ద క్రిప్టో కరెన్సీ పేరుతో అదే గ్రామానికి చెందిన కొందరు అమాయకులు సుమారు 30 మంది రూ.70 లక్షల రూపాయలు చెల్లించారు. వీరే కాక తమ బంధువుల ద్వారా డబ్బులు తీసుకువచ్చి ఇచ్చారు. అయితే వీరిలో ఎవరికి డబ్బులు రాలేదు ఒక్కొక్కరికి ఒకటి రూ.1. 45 లక్షల చెల్లిస్తే వారానికిరూ.12,000 వస్తాయని నమ్మబలికిన వారు, ఇంకా ఎక్కువ మొత్తంలో చెల్లిస్తే

- మిగతా 3లో

# నేడు పాలేరులో మంత్రి పర్యటన



- హాజరుకానున్న ఎంపీనామా, రాజ్యసభ సభ్యులు రవిచంద్ర,పార్థసారథి, ఎమ్మెల్సీ తాతామధు,ఎమ్మెల్యే కందాళ
- పలు అభివద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్స కార్యక్రమాలకు హాజరు
- ఏర్పాట్లు చేస్తున్న అధికారులు, పార్టీ నాయకులు

**కూసుమంచి, సెప్టెంబర్ 21(విజయంన్యూస్):** ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గంలో పలు మండలాల్లో రాష్ట్ర రవాణాశాఖమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గురువారం పర్యటించనున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఆయా పథకాల అభివద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. కొన్ని అభివద్ధి పనులను ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి పార్లమెంటరీ పార్టీ నేత, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు రవిచంద్ర, పార్థసారథిరెడ్డి, ఎమ్మెల్సీ తాతామధుసూదన్, రైతు బందు రాష్ట్ర కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వరర్ రెడ్డి, జడ్పీచైర్మన్ లింగాల కమల్ రాజు హాజరువుతుండగా పాలేరు ఎమ్మెల్యే కందాళ

- మిగతా 2లో

# నేలకొండపల్లి ఎస్ఐకు కుల అహంకారం ఉంది

- దళిత హక్కులను పరిరక్షించాల్సిన ఎస్సై అనేక సార్లు అవమానించారు
- మా ప్రతినిధులు స్టేషన్‌కు వెళ్లినప్పుడు కులప్రవర్తతో మాట్లాడారు
- శివాలయం వద్ద డీజే ఆపడం తప్పు కదా..?
- దళితులు దైవ కార్యక్రమాలను అడ్డుకోవడం తప్పే
- ఎస్సైపై కేసు తప్పక పెట్టాలసిందే...
- పెట్టకపోతే దశలవారిగా ఆందోళన చేస్తాం
- ఎమ్మెల్యేకు కులతత్వం ఎక్కువే
- ఎస్సై, ఏసీపీ, ఎమ్మెల్యే ముగ్గురూ రెడ్డి కులస్థులే
- విలేకర్ల సమావేశంలో ఆగ్రహించిన ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ



**నేలకొండపల్లి-విజయంన్యూస్:** నేలకొండపల్లి ఎస్ఐ స్రవంతిరెడ్డికి కుల అహంకార్ని ప్రదర్శిస్తుందని, ఆమె దళితకులాల పట్ల, దళితుల పట్ల చిన్న చూపుగా వ్యవహరిస్తుంటారని, మాట్లాడే ప్రవర్తన కూడా తేడా ఉంటుందని ఎమ్మార్పీఎస్ జాతీయ

- మిగతా 2లో





# నేడు పాలేరులో మంత్రి పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

ఉపేందర్ రెడ్డి ఆధ్యక్షత వహించనున్నారు. అందుకు గాను అధికారులు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం ఉదయం 09:30గంటలకు నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామంలో పీఎంజీఎస్వై క్రింద మంజూరైన రహదారుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అలాగే ఉదయం 10:00 గంటలకు ముజ్జుగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన సబ్ స్టేషన్ ప్రారంభిస్తారు. అలాగే పీఎంజీఎస్వై క్రింద మంజూరైన రహదారుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. 10:40 నిమిషాలకు కట్టుకచారం గ్రామంలో పీఆర్ క్రింద మంజూరైన రహదారుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, అక్కడ నుంచి ఉదయం 11:10 నిమిషాలకు కొంగర గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతువేధికను ప్రారంభించనున్నారు. ఉదయం 11:40 నిమిషాలకు చెర్వుమాధారం గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతువేధికను ప్రారంభించనున్నారు. అక్కడ నుంచి మధ్యాహ్నం 12:00 గంటలకు నాచేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతువేధికను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12:30 నిమిషాలకు నేలకొండపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన రైతువేధికను ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 12:50 నిమిషాలకు మంద్రాజ్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతువేధికను ప్రారంభిస్తారు. 01:30 నిమిషాలకు సుర్ధేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతువేధికను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 01:50 నిమిషాలకు రాజేశ్వపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతువేధికను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 03:20 నిమిషాలకు కూసుమంచి మండలం చౌటపల్లి గ్రామంలో పీఎంజీఎస్వై క్రింద మంజూరైన రహదారుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం 04:10 నిమిషాలకు గైగోళ్ళపల్లి గ్రామంలో పీఎంజీఎస్వై క్రింద మంజూరైన రహదారుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు.

సాయంత్రం 04:30 నిమిషాలకు తిరుమలాయపాలేం మండలం జూపేడ గ్రామంలో పీఎంజీఎస్వై క్రింద మంజూరైన రహదారుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. అందుకు గాను అధికారులు భారీగా ఏర్పాట్లు చేస్తుండగా, భారీ ర్యాలీగా మంత్రికి స్వాగతం పలకాలని టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు.




# నేలకొండపల్లి ఎస్ఐకు కుల అహంకారం ఉంది

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆరోపించారు. నేలకొండపల్లి మండలంలో బుధవారం పర్యటించిన ఆయన ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. దళిత హక్కులను పరిరక్షించాల్సిన ఎస్సై అనేక సార్లు అవమానించారని ఆరోపించారు. మా ప్రతినిధులు పలు కేసులలో మాప్రతినిధులు స్టేషన్ కు వెళ్ళినప్పుడు కులాల ప్రస్తావన చేశారని ఆరోపించారు. దళితులు గణేష్ నిమజ్జనం చేస్తుంటే డీజేకి అనుమతులు లేవంటూ అడ్డు పడి శివాలయం వద్ద డీజే ఆపడం ఆమెకు తప్పు కదా..? అని ప్రశ్నించారు. గణేష్ నిమజ్జనం అంటేనే డీజేలతో సంబరాలు చేసుకుంటూ నిమజ్జనం చేస్తారని, ఇది దేశవ్యాప్తంగా కొనసాగుతుందన్నారు. నేలకొండపల్లి మండలంలో అనేక మంది డీజేలు పెడితే మాట్లాడని ఎస్ఐ స్రవంతి రెడ్డి ఒక దళితులు డీజే పెట్టి దైవ పూజలు చేస్తేనే తప్పు వచ్చిందా.?అంటూ ప్రశ్నించారు. దళితులు దైవ కార్యక్రమాలను అడ్డుకోవడం ఎంత వరకు సమజసం అని అన్నారు. డీజేను అడ్డుకోవడమే కాకుండా మాదిగ నాకోడకల్లారా.. అంటూ బెదిరిస్తూ మీదమీదకు వెళ్తూ దళితులను అవమానించడం ఎస్ఐ ప్రవర్తన సరైందేనా..? అంటూ ప్రశ్నించారు. ఆమె అన్నది పూర్తిగా వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యిందని, కోట్లాది మంది ఆ వీడియోలను చూశారు, విన్నారని అన్నారు. కులం పేరు పెట్టి దూషించటమే కాదు, మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడినా చట్టం ప్రకారం నేరమేనని, స్రవంతిరెడ్డికి మా దళితులు కొడుకులెలా అయ్యారాని ఆరోపించారు. దళితులని తెలిసి తిట్టడం మాకు అవమానం కదా.? అని ప్రశ్నించారు. ఎస్సై స్రవంతిరెడ్డి పై తప్పకుండా కేసు పెట్టాలసిందేనని అన్నారు. మా హక్కులను పరిరక్షించాల్సిన వారే మాపై కేసులు నమోదు చేస్తుండటం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో కూడా ఎస్ఐ స్రవంతిరెడ్డి దళితుల పట్ల అవమానంగా మాట్లాడారని, ఆ సమయంలో గట్టిగ మాట్లాడితే ఎస్ఐ క్షమాపణలు చెప్పారని, అయినప్పటికి ఆమెలో మార్పు రాలేదని ప్రశ్నించారు. చట్టాన్ని అమలు జరగకుండా అడ్డుకుంటే సిఐ, ఏసీపీ కూడా బాధ్యులె అవుతారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ చట్టం ప్రకారం పోలీసులు దోషులు అవుతారని అన్నారు. మా పోరాటాన్ని దశల వారిగా పోరాడుతామని తెలిపారు.

## ఎస్సై, ఏసీపీ, ఎమ్మెల్యే ముగ్గురూ రెడ్డి కులస్థులే

పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డికి కులపిచ్చి ఎక్కువగా ఉన్నట్లు కనిపిస్తుందని, గతంలో కూడా దళిత ఎస్ఐ పనిచేస్తే అతన్ని ట్రాన్సఫర్ చేసి రెడ్డి ఎస్ఐ ని వేయించుకున్నాడని గుర్తు చేశారు. ప్రస్తుతం ఎమ్మెల్యే, ఏసీపీ, ఎస్సైఐ లు ముగ్గురు రెడ్డి కులస్తులేనని అన్నారు. గతంలో ఓ దళిత ఎస్సైను అకారణంగా ఇక్కడి నుంచి పంపారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే వచ్చే ఎన్నికలలో రాజకీయ మూల్యం చెల్లించక తప్పదన్నారు. దళిత యువకుల మీద కేసు నమోదు చేస్తే కచ్చితంగా మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు.

మాపై దాడిని ఖండించాలసింది పోయి, అదే ఏసీపీ మా యువకుల మీద కేసులు పెట్టించడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్ని కేసులు పెడతారో చూస్తామని, మాకు సమయం వచ్చినప్పుడు ఏం జరుగుతుందో.? మీకే తెలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ నాయకులు పగిడికత్తుల ఈదయ్యమాదిగ తదితరులు హాజరైయ్యారు.

# సూదిగాళ్లు 'ఆ నలుగురే'

(మొదటి పేజీ తరువాయి)

మోహన్ రావు అప్పటికప్పుడు రూ.3,500 ఇచ్చాడని, దీంతో ఆర్ఎంపీ వైద్యుడు ఖమ్మం నగరంలోని తన స్నేహితుడైన పుట్టకోట గ్రామానికి చెందిన యశ్వంత్, ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్, ఆరాధ్య అత్యవసర ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నాడని ఏసీపీ తెలిపారు. ఆయన సహాయంతో బోనకల్ మండలం, రాయన్నపేటకు చెందిన పొరలా సాంబశివ రావుకు విషయం చెప్పి అతని దగ్గర ఉన్న నీయోవిక్ఇంజెక్షన్లను రెండు తెప్పించుకున్న బండి వెంకన్నఆ రెండు ఇంజెక్షన్లను మోహన్ రావుకు ఇవ్వడం జరిగిందన్నారు. ఇటి విషయం బండి వెంకన్న, వెంకటేష్ తో చర్చించి, అటి ఇంజెక్షనను వెంకటేష్ ద్వారా వాటిని మృతుడికి వెయ్యమని ఇమాంబీ కి పంపాడని, ఇమాంబీ



ప్రయత్నం చేసిన ఫలితం లేకపోవడంతో ఇంజెక్షను తీసుకెళ్లమని గోదా మోహన్ రావు తో జమాల్ సాహెబ్ భార్య చెప్పింది. దీంతో ఆయన ఇంజక్షన్లను తీసుకొని నర్సింశెటి వెంకటేష్ అనే నేరస్తుడి ద్వారా ఇమాంబీ నుండి తెప్పించుకున్నాడని తెలిపారు. ఈనెల 19న నేరసురాలైన ఇమాంబీ తన భర్త గంద్రాయి వస్తున్నాడని తన ప్రియుడైన గోదా మోహన్ రావు కి ఫోన్ ద్వారా తెలియపరచి, ఈ రోజు ఎలాగైనా పని పూర్తి చేయాలనీ ఆదేశించింది. దీంతో గోదా మోహన్ రావు, బండి వెంకన్న, వెంకటేష్ ని తీసుకొని రెండు మోటారు సైకిల్ పై వల్లభి వెళ్లి మృతుడు తన మోటారు సైకిల్ పై గంద్రాయి వెళ్తుండగా లిఫ్ట్ అడిగి బైక్ ఎక్కిన తరువాత ఇంజక్షన్ వేసి వెంటనే పారిపోయారని ఏసీపీ తెలిపారు. ఇంజక్షన్ ప్రభావం వలన మృతుడు వల్లభి హాస్పిటల్ కి తీసుకువెళ్లే లోపే మరణించినాడని తెలిపారు. కేవలం తమ అక్రమ సంబంధానికి అడుగా వున్నాడని ఇమాంబ్, గోదా మోహన్ రావులు హత్యకు ప్లాన్ చేయగా, ఆర్ఎంపీ బండి వెంకన్న, వెంకటేష్ లు హత్య చేశారని, వారికి యశ్వంత్, సాంబశివరావులు సహాకరించారని తెలిపారు.



## పోలీసులను అభినందించిన ఏసీపీ

ముదిగొండ మండలంలోని వల్లభి సమీపంలో జరిగిన హత్య విషయంలో తన ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్ సీఐ శ్రీనివాస్ రావు, ఎస్ఐ నాగరాజు ప్రత్యేక చొరవ తీసుకుని మరో ఇద్దరు ఎస్ఐలతో నాలుగు బృందాలుగా ఏర్పడి విచారణ చేశారని తెలిపారు. 24గంటల్లో వారిని పట్టుకుని అరెస్టు చేసిన సీఐ, ఎస్ఐలను, సిబ్బందిని అభినందించారు. వారిని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ నలుగురితోపాటు విష రసాయనం విక్రయించిన ఖమ్మంకు చెందిన ఓ మందుల దుకాణం వ్యాపారిని సైతం అదుపులోకి తీసుకున్నారు. ఎనస్తీషియాకు ఇచ్చే రసాయనం అధిక మోతాదులో ఇవ్వడం, అది కూడా వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా ఇవ్వడంతో అతడిని అదుపులోకి తీసుకున్నారు. సంచలనం రేపడంతో పాటు అందరినీ భయభ్రాంతులకు గురిచేసిన ఈ హత్య కేసును 48 గంటల్లోనే చేధించిన పోలీసులపై ప్రశంసల జల్లు కురుస్తోంది.

## ఐదు కుటుంబాలకు తీరని వేధన..

ఒక్క హత్య ఘటన మొత్తం ఐదు కుటంబాలకు తీరని వేదన మిగిలించింది. అనైతిక బంధం మోజులో భర్తను పోగొట్టుకున్న భార్య దిక్కులేనిదైంది. దీంతో పాటు కటకటాల పాలైంది. తనకంటూ కుటుంబం భార్యా పిల్లలతో హాయిగా ఉన్న మరో నలుగురి కుటుంబాలకు కష్టాలు తప్పడం లేదు. ప్రియురాలి మోజులో పడి మోహన్ రావు ఈ హత్య కేసులో ప్రధాన పాత్రదారిగా మారగా.. అసలు సంబంధంలేని డ్రైవర్ వెంకటేశ్, ఆర్ఎంపీ వైద్యుడు వెంకట్, మత్తు మందు విక్రయించిన మరో వ్యక్తి కటకటాల పాలు కావాల్సి వచ్చింది.

జిల్లా స్టాఫర్లు.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను
వేగవంతమైన మీడియా ..నిజాయితీ కలిగిన మీడియా కావాలని జనం కోరుకుంటున్నారు. అలాంటి ఆలోచనతోనే జనం కోసం.. నిజం కోసం.. ప్రతి వార్త ప్రజల కోసం అనే ట్యాగ్‌లైన్‌తో జనం ముందుకు వచ్చిన మా విజయం తెలుగు టీవి , య్యూట్యూబ్ చానల్ ను ప్రారంభించిన అతి కొద్దిరోజుల్లోనే అత్యధిక ప్రజాదరణ పొందింది. అలాంటి దమ్మున్న మీడియాలో పనిచేసేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రాల నుంచి జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను. ఎటువంటి టార్గెట్‌లు లేవు
ఆసక్తి కలిగిన వారు మీ రెజ్యూమ్‌ను hanumananjaiah@gmail.com పంపించగలరు.
VTV VijayamTV
విజయం టీవి తెలుగు న్యూస్ చానల్

# క్రిప్టో కరెన్సీతో రూ.70 లక్షలకు టోకరా

(మొదటి పేజీ తరువాయి)

మరింత ఎక్కువ డబ్బులు వస్తాయని చెప్పడంతో కొందరు లక్షల రూపాయల డబ్బులను మూట చెప్పారు. అయితే కొన్ని రోజుల తర్వాత డబ్బులు రాలేదని అడిగితే మీరు ఏ గ్రేడ్ నుంచి బి గ్రేడ్ కి వచ్చారని, మీ సొమ్ము ఇంకా రెట్టింపు అవుతుందని మాయమాటలు చెప్పి మోసం చేసే ప్రయత్నం చేశారు. దీంతో అమాయక ప్రజలు నమ్మారు. చాలా రోజులైనప్పటికీ ఎవరికీ అసలు డబ్బులు రాకపోయేసరికి డబ్బులు కట్టించుకున్న ఇద్దరిని నిలదీశారు. కాగా క్రిప్టో కరెన్సీ ఇప్పుడు ఆగిపోయిందని, మళ్లీ నెల రోజుల్లో ప్రారంభం అవుతుందని, మీ సొమ్ము ఎక్కడికి పోదని లేకపోతే మీ మీ చెల్లిస్తామని అంగీకరించారు. అయితే ఖమ్మం,ఇతర ప్రాంతాల్లో క్రిప్టో కరెన్సీ పరిస్థితి తెలియడంతో అసలు విషయం తెలుసుకున్న బాధితులు కొత్త లింగాలకు చెందిన పాల నాగేశ్వరావు ఇంటికి వచ్చి ఆందోళన చేశారు. డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. దీంతో గత నెల 20న రూ.5 లక్షలు, ఈనెల 20న చెల్లిస్తామని, మిగతా సొమ్మును కొండ సత్యనారాయణతో కలిసి చెల్లిస్తామని అగ్రిమెంట్ చేశారు. అయినా గడువు వచ్చిన డబ్బులు చెల్లించకపోవడంతో బాధితులు మోసం చేసిన వ్యక్తి ఇంటి ముందు పురుగుల మందు డబ్బాలు, పెట్రోల్ బాటిలతో తమకు డబ్బులు చెల్లించకపోతే ఆత్మహత్య చేసుకుంటామని ఆందోళన చేపట్టారు. తమకు మాయమాటలు చెప్పి దండుకున్నారని, మేము డబ్బులు చెల్లించినప్పుడల్లా పార్టీల పేరుతో మాయ చేశారన్నారు. తమ అప్పులు చేసి డబ్బులు చెల్లిస్తే మోసం చేశారని తమను మోసం చేసిన వ్యక్తికి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు కాగా క్రిప్టో కరెన్సీ పేరుతో డబ్బులు కట్టించుకున్న వ్యక్తి నెల గడువు ఇవ్వాలని, తన ఇల్లు అమ్మి డబ్బులు చెల్లిస్తామని బాధితులు వేడుకున్నారు. దీంతో రెండు గంటలపాటు అందులో చేసిన బాధితులు, తాము రేపు వస్తామని డబ్బులు చెల్లించాలని వెళ్లిపోయారు. అయితే ఏడాదికాలంగా ఈ తంతు జరుగుతున్న ఏ ఒక్కరు బయటకు పక్కనేయకుండా గోప్యంగా ఉంచారు అని తెలిసి అక్కయ్యరు. అయితే ఈ క్రిప్టో కరెన్సీ ఉమ్మడి జిల్లాలో కోట్ల రూపాయలు జరిగిందని సమాచారం. వసూల్లో చాలామంది పెద్దవారు ఉన్నారనే తెలుస్తోంది. తీగ లాగితే డొంక కదిలే అవకాశం ఉందని, మరింతమంది బాధ్యతలు బయటకి వచ్చే అవకాశం ఉందని తెలుస్తుంది. చూద్దాం అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో..?





# తక్షణ సాయం నా నైజం... పొంగులేటి

- ఇల్లందులో పోటెత్తిన అభిమానం
- బైక్ ర్యాలీలో పాల్గొన్న పొంగులేటి
- కార్యకర్తల కుటుంబాలకు ఓదార్పు
- పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం
- పట్టణంలో విస్తృతంగా పర్యటించిన పొంగులేటి, కోరం



**ఇల్లందు, సెప్టెంబర్ 21(విజయంన్యూస్):** తక్షణ సాయం నా నైజమని తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇల్లందు పట్టణ కేంద్రంలోని బొజ్జయిగూడెం సమ్మక్క-సారక్క గద్దె నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీలో కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్యతో కలసి పాల్గొన్నారు. అనంతరం ఇల్లందు పట్టణ కేంద్రంలో పర్యటించిన ఆయన మాట్లాడుతూ ఎటువంటి పదవిలేకున్నా ప్రజల మనిషిగా నన్ను ఆదరిస్తున్న తీరును చూస్తుంటే చాలా గర్వంగా ఉందని తెలిపారు. ఇదే ఆదరణ రాబోవు రోజుల్లోనూ ప్రజలనుంచి కోరుకుంటున్నట్లు తెలిపారు. త్వరలోనే మంచి రోజులు రాబోతున్నాయని నన్ను నమ్ముకుని ఉన్నా ప్రతిఒక్క కార్యకర్తకు, నాయకుడికి, అభిమానికి సరైన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.





పర్యటనలో ఇల్లందు పట్టణలంలోని అన్ని ప్రాంతాలను సందర్శిం చారు. ఆయా ప్రాంతాల్లో ఇటీవల చని పోయిన వ్యక్తుల కుటుంబాలను పరామర్శించారు. వివిధ ప్రమాదాల్లో గాయపడిన వారి ఆరోగ్యస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆర్థికసాయం అందజేశారు. ఇతర సమస్యలతో బాధపడుతున్న వారికి అండగా ఉ ంటానని చెబుతూ తక్షణం స్పందించి ఆర్థికసాయం చేశారు. వీటితో పాటు గ్రామాల్లోని ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. పలు శుభకార్యాల్లో పాల్గొన్నారు. పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు. ఈ పర్యటనలో డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, తదితర స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.






# తుడుం దెబ్బ సభను జయప్రదం చేయండి

## కొమరం భీం విగ్రహానికి పూలమాలవేసి కరపత్రాన్ని ఆవిష్కరించిన అలెం కోటి

**కరకగూడెం, సెప్టెంబర్ 21 (విజయం న్యూస్):** ఈనెల 30న భద్రాచలంలో జరిగే తుడుం దెబ్బ సభను జయప్రదం చేయాలని



ఆదివాసులందరూ ఐక్య పోరాటం చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి అలెంకోటి బుధవారం అన్నారు. కరకగూడెం మండలంలోని బట్టుపల్లి క్రాస్ రోడ్ లో కొమరం భీమ్ విగ్రహాని కి పూలమాలవేసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోటి మాట్లాడుతూ... బట్టుపల్లి పంచాయతీలో ప్రభుత్వ భూమిని గిరిజనేతర్లు ఆక్రమించుకొని షెడ్యూల్ చట్టాలు ఉల్లంఘిస్తూ బహుల అంతస్తుల గృహాలను నిర్మించారు. సంబంధిత అధికారులు పట్టించుకోకుండా వారికే కొమ్ము కాసి వారిచ్చిన డబ్బులకు కక్కుర్తి పడి అటువైపు కన్నెత్తి చూడలేదని అధికారులపై కోటి ఉగ్రరించారు. పోడు భూములపై సీఎం కేసీఆర్ కపట ప్రేమ చూపిస్తున్నాడు తప్ప ఒరిగేదేంలేదని ఆయన విమర్శించాడు. ఏజెన్సీలో గిరిజనులకు అన్యాయం జరుగుతే ఊరుకునేది లేదని ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు ఆదివాసి ప్రజల పట్ల కరుణ చూపాలని వేడుకున్నాడు. ఈనెల 30న భద్రాచలంలోని సమ్మక్క, సారలమ్మ గిరిజన భవనంలో జరిగే ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ సభను విజయవంతం చేయాలని ఆదివాసి కుల పోరాట సమితి తుడుందెబ్బ పిలుపునిచ్చిందని రాష్ట్ర ప్రచార కార్యదర్శి అలెం కోటి ఆదివాసిలకు విన్నవించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ఏర్పాటు నుండి నేటి వరకు ఆదివాసుల జీవనం, మనుగడ, హక్కులు, చట్టాలు ప్రమాదంలోకి నానాటికి నెట్టబడుతుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధానాల వలన రాజకీయ కుట్రాల వల్ల ఆదివాసి ప్రాంతాలకు భవిష్యత్తు కాలంలో రక్షణ లేదనేది తేలిపోతుందన్నారు. భారత రాజ్యాంగంలో ఐదో షెడ్యూల్ భూభాగం మన రాష్ట్రంలో 17352 చదరపు కిలోమీటర్లు ఉండగా ఆదిమ తెగలు దట్టమైన అడవుల్లో గోదావరి నది పరివాహ ప్రాంతాల్లో అడవి ఆధారంగా జీవనం సాగిస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోడు భూములకు పట్టాలిచ్చే క్రమంలో నాటి కాంగ్రెస్ పార్టీ కొన్ని భూములను పెండింగ్ క్లైమ్ గా పెట్టిందని అందులో మూడు లక్షల ఎకరాలకు పట్టాలు అందించలేదని తెలంగాణ వచ్చాక న్యాయమైన భూములపై అడవి శాఖ అధికారుల దాడులు అధికం అయ్యాయని అన్నారు. హరితహారం జులుం విడిచి ఆదివాసి మహిళలను అర్ధనగ్నంగా లాక్కెళ్ళిన ఘనత వారికే కెసిఆర్ కే దక్కిందన్నారు. 140 జీవోలను తెలంగాణ ప్రభుత్వం పోడు భూములకు పట్టాలిస్తామని ఇచ్చిన హామీలు మాయమాటలు తప్ప నెరవేరవని ఈ జీవో వల్ల ఆదివాసులకు ఎటువంటి న్యాయం జరగదని ఎద్దేవా చేశారు.

లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని లేనియెడల పోరాటాలు, ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఆంధ్రలో కలిసిన భద్రాచలం చుట్టుప్రక్కల గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలపాలని, 2014లో పోలవరం పేరుతో మూడు లక్షల ఆదివాసులను జల సమాధి చేసి తెలంగాణను ఏర్పాటు చేసుకుంటే నేటికీ ఆదివాసులకు ఎటువంటి న్యాయం చేకూర్చలేదని ఆగ్రహించారు. భద్రాచలంలో జరిగే సభకు ఆదివాసి సంఘాలు, రాజకీయాలకు అతీతంగా రావాలని ఆదివాసి విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు, మేధావులు, సానుభూతి పరులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ కరకగూడెం మండల అధ్యక్షుడు ఊకె గణేష్, కలం ప్రశాంత్ , తోలం లక్ష్మీనారాయణ, అభ్యుదయ సంఘం ప్రధాన కార్యదర్శి గొగ్గలి ఆర్కే దొర, మండల అధ్యక్షుడు కొమరం శ్రీను, సత్య లింగం,. తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీని స్మరించుకున్న మంత్రి అజయ్

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 21(విజయంన్యూస్):** బడుగు, బలహీన వర్గాలకు కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తి ప్రధాత, గొప్ప ప్రజాస్వామిక వాది అని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కొనియాడారు. కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా బాపూజీని మంత్రి స్మరించు కున్నారు. సాయుధ పోరాట కాలంలో న్యాయవాదిగా సేవలందించి, ఉద్యమకారుల తరఫున న్యాయపోరాటం చేసిన ప్రజాస్వామిక వాది అన్నారు. మహాత్మా గాంధీ అందించిన స్ఫూర్తితో భారతదేశ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారన్నారు.



ఆ విలువలను జీవితాంతం పాటిస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం సాగిన ఉద్యమంలో ఆ స్ఫూర్తిని పంచారని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం, సహకార రంగాల పటిష్టత కోసం, తన జీవితకాలం కృషి చేశారన్నారు. బహుజన నేతగా దేశవ్యాప్తంగా పద్మశాలీలను సంఘటితం చేసిన ఘనత కొండా లక్ష్మణ్ బాపూజీకే దక్కిందని మంత్రి పేర్కొన్నారు.

బాపూజీ జయంతి, వర్ధంతిని సీఎం కేసిఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు. స్వరాష్ట్రంలో టీఆర్ఎఫ్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఉద్యానవన యూనివర్సిటీకి లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టి గౌరవించుకుంటున్నట్లు గుర్తు చేశారు.

చేనేత రంగంలో ప్రతిభావంతులైన కళాకారులకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరుతో అవార్డులు అంద జేస్తూ ఆయన స్ఫూర్తిని కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. వినూత్న పథకాలు అమలు చేస్తూ చేనేత కార్మికులైన పద్మశాలీల అభ్యున్నతికై రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చెప్పారు.

# చామకూరి ఆగయ్య కు సిపిఐ ఎం ఎల్ ప్రజాపంథా విప్లవ జోహార్లు

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 21 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామ నివాసి, స్వాతంత్ర్య సమరయోధులు, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా సానుభూతిపరులు చామకూరి ఆగయ్య, 83సం.లు అనారోగ్యంతో బాధపడుతూ, మంగళవారం రాత్రి మృతి చెందినారు ఆయన పార్థీవ దేహంపై పిండిప్రోలు గ్రామ సర్పంచ్, పార్టీ సీనియర్ నాయకులు రాయల నాగేశ్వరరావు, పార్టీ అరుణ పతాకాన్ని కప్పి నివాళులర్పించారు. సి పి ఐ ఎం ఎల్, ప్రజాపంథా జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు, పార్టీ డివిజన్ కార్యదర్శిసి వై.పుల్లయ్య, ప్రగాఢ సంతాప సానుభూతిని తెలిపారు ఈ కార్యక్రమంలోఅరునోదయ రాష్ట్ర నాయకులు ఆరెంపల వెంకన్న, పార్టీ మండల నాయకులు ఎడ్లపల్లి నవీన్, రామనబోయిన వెంకటేశ్వర్లు,పసలాది సరోజినీ మడికంటి శంకర్, కట్టొజు పోతులూరి,చామకూరి పెద్ద దర్గయ్య, చామకూరి చిన్న దర్గయ్య, కత్తులభిక్షం, ఆగయ్య కుమారుడు చామాకూరి వెంకటేశ్వర్లు, వినోద తదితరులు భౌతికకాయంవద్ద నివాళులు అర్పించారు.






# కాంగ్రెస్ అభ్యర్థి స్రవంతిని గెలిపించండి

## - మునుగోడులో మద్ది శ్రీనివాస్ రెడ్డి ప్రచారం

**ఖమ్మం, సెప్టెంబర్ 21(విజయంన్యూస్):** మునుగోడు ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతిని గెలిపించాలని కొట్టాల,ఇందుర్తి గ్రామాల ఎన్నికల ఇంచార్జ్, పాలేరు నియోజకవర్గ నాయకులు డాక్టర్ మద్ది శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మర్రిగూడ మండలం, కొట్టాల, ఇందుర్తి గ్రామాలలో ఆయన ప్రసారం చేశారు. అంతకుముందు జరిగిన సమావేశంలో మద్ది మాట్లాడుతూ, బీజేపీ, తెరాస లు కలిసి నాటకాలు ఆడుతున్నాయని, మునుగోడు ప్రజలను మోసం చేయాలనీ చూస్తున్నాయని, ఇక్కడి ప్రజలు తెలివైన వారని, ఆ రెండు పోటీలకు బుద్ధి చెప్పి, కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ నాయకులు, విష్ణు, శ్రీకాంత్, కరుణాకర్, పాదం రవి, శ్రీను, నర్సి రెడ్డి, మంగు నాయక్, వెల్తూరి అశోక్, బొద్దు ఉమేష్, కోండం అంజి, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం చేరుకున్న ఆల్ ఇండియా టు వీలర్ సోలో డ్రైవ్ రమేశ్ చంద్రబాబు

## ఘనంగా సన్మానం చేసిన మేయర్, పోలీస్ ఉన్నతాధికారులు

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 21(విజయంన్యూస్):** గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో భాగంగా హైద్రాబాద్ కూకట్ పల్లికి చెందిన తాతినేని రమేశ్ చంద్రబాబు(72 )ఆల్ ఇండియా టు వీలర్ సోలో డ్రైవ్ చేపట్టారు. దాదాపు 1,50,000 కిలోమీటర్లుగాను 1900 కిలో మీటర్లు పూర్తి చేసుకొని ఖమ్మం నగరం చేరుకున్నారు. ఈ సందర్భంగా 41వ డివిజన్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ సారధ్యంలో లకారం ట్యాంక్ బండ్ పై రమేశ్ చంద్రబాబు ను ఘనంగా సత్కారించారు.



ఆయన యాత్ర ను అభినందించారు. ముఖ్య అతిధిలుగా నగర మేయర్ పునుకొల్లు నీరజ , అడిషనల్ డి.సి.పి. సుభాశ్ చంద్రబోస్, సుడా చైర్మెన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం టౌన్ ఏ. సి. పి. ఆంజనేయులు హాజరయ్యారు. కార్యక్రమంలో 1టౌన్ సిఐ చిట్టిబాబు, చిరుమామిళ్ళ నాగేశ్వరావు , సీసీ టీవీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, వసీం, తాజు, సాయి పాల్గొన్నారు.

# వెంకటరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ "తాత మధుసూదన్"

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 21 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండలంలోని పాతర్లపాడు గ్రామంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత మధుసూదన్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాతర్లపాడు తమీర వెంకట్ రెడ్డి, తల్లి మరణించిన విషయం తెలుసుకొని



పాతర్ల పాడు గ్రామానికి వచ్చి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాష పోయిన వీరన్న, మండల నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు గ్రామస్తులు పెద్దలు పాల్గొన్నారు.

# టీపీసీసీ సభ్యులుగా నియమితులైన గాంధీ



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 21(విజయం న్యూస్):** టీపీసీసీ చీఫ్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు రేణుకా చౌదరి,సిఎల్పి లీడర్ మల్లు భట్టి విక్రమార్క డీసీసీ అధ్యక్షులు పొదేం వీరయ్య,ములుగు శాసనసభ్యురాలు సీతక్క ఆశీస్సులతో టిపిసిసి సభ్యులుగా తనను నియమించడం ఆనందంగా ఉందని బట్ట విజయ్ గాంధీ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.తనపై నమ్మకంతో ఈ విలువైన భాధ్యతను అప్పగించిన పెద్దలందరికి ధన్యవాదాలు తెలియజేశారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శాయ శక్తుల కృషిచేస్తానని తెలిపారు.

# టిఆర్ఎస్‌తోనే నా ప్రయాణం

**మళ్లీ తెరాస గూటికి చుక్కపల్లి బాలాజీ**

**నా ప్రమేయం లేకుండానే బిజెపిలో కండువా కప్పి, ప్రచారం చేశారు**

**ప్రెస్ మీట్‌లో వెల్లడించిన బాలాజీ**

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 21(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సారథ్యంలో టిఆర్ఎస్ తోనే నా ప్రయాణమని చుక్కపల్లి బాలాజీ స్పష్టం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెరాస పార్టీలోనే ఉన్నానని బిజెపి మాజీ మండలాధ్యక్షుడు చుక్కపల్లి బాలాజీ వెల్లడించారు.ఈనెల 16న మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో బూర్గంపహాడ్ జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, మండల తెరాస నాయకత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతా రావు సమక్షంలో తాను తెరాసలో చేరానని వివరించారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు అని తెలిపారు . మరుసటి రోజు బిజెపి జిల్లా నాయకులు కోనేరు చిన్ని మాట్లాడడం జరిగింది. తన ప్రమేయం లేకుండానే పార్టీ కండువా కప్పుకోవడం జరిగిందని అన్నారు. తాను తెరాస పార్టీలోనే ఉన్నానని తనకు బిజెపికి సంబంధం లేదని అభివృద్ధికి ఆకర్షి తమై తెరాస పార్టీలో చేరడం జరిగిందని పునరుద్ఘాటించారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పార్టీ మారనని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న తెరాస పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.



# ఘనంగా సీమంతాల నిర్వహణ

**ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషకాహార వారోత్సవాలు**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పిటిసి శ్రీలత**

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 21(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామ పంచాయతీలోని అంగన్వాడి కేంద్రంలో ఘనంగా పోషకాహార వారోత్సవాలు ఐసిడిఎస్ ప్రాజెక్టులో భాగంగా ఘనంగా



సీమంతాల నిర్వహణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఈ సమయంలో అన్ని పోషకాలు ఉన్న ఆహారాన్ని తినాలని అప్పుడే బిడ్డకు పోషకాలు అందుతాయని తద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో బిడ్డ పుడతారని ఆమె తెలిపారు.విధిగా వైద్యులు సూచించిన ఆహార పదార్థాలను తీసుకోవాలని అన్నారు, గర్భిణీ స్త్రీలు అందరూ కూడా ఎంతో జాగ్రత్తగా ఉండి ప్రభుత్వ అందిస్తున్న పౌష్టిక ఆహార పదార్థాలను క్రమం తప్పకుండా తప్పనిసరిగా ప్రతిరోజు తీసుకోవాలని ఏ ఒక్కరోజు కూడా పౌష్టికాహారం తీసుకోవడంలో ఎటువంటి అశ్రద్ధ వహించకూడదని గర్భిణీ స్త్రీలు అందరికీ సూచించారు. అలాగే అంగన్వాడి కార్యకర్తలకు మీరు గ్రామాల్లో ఉన్నటువంటి గర్భిణీ స్త్రీల అందరికి పౌష్టికాహారం అదేవిధంగా సకాలంలో సరైన వైద్య సేవలు చేసుకునే విధంగా వరివేక్షించాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నాగమణి, సిడిపిఓ ప్రమీల, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి.. లేకుంటే ఆక్రమిస్తాం..!

**పేదలందరికీ ఇండ్లు,ఇండ్లస్థలాలు ఇవ్వాలి లేకుంటే ఆక్రమిస్తాం పోతినేని సుదర్శన్ హెచ్చరిక**

**భూమీ కోసం పేదలు కొత్తగూడెంలో భారీ ప్రదర్శన**

**కలెక్టర్ కార్యాలయం ముట్టడించిన పేదలు, ప్రజా సంఘాల పోరాట వేదిక.**

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 21 (విజయం న్యూస్):** జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్లస్థలాలు ఇవ్వాలని రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, బుధవారం నాడు ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో




వేలాదిమంది పేదప్రజలు రైల్వేస్టేషన్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు, ఈసందర్భంగా మచ్చ వెంకటేశ్వర్లు, ఎజె రమేష్, అన్నవరపు సత్యనారాయణ అధ్యక్షత వహించారు, ఈ సభలో పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ ఇంటి స్థలం లేక, ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేయక పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పేదలందరికీ ఇండ్లు, ఇండ్లస్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి పేదవాడికి స్థలం ఉంటే 5 లక్షలు ఇవ్వాలని, స్థలం లేనివారికి ప్రభుత్వం స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, లేకపోతే డబుల్ బెడ్ రూం ఇండ్లు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తామని హెచ్చరించారు, జిల్లాలో అనేక మండలాలతో పాటు కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బ్రోకర్లు ప్రభుత్వ స్థలాలు ఆక్రమించినప్పటికీ పట్టించుకోలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, సీనియర్ నాయకులు కాసాని అయిలయ్యలు ఆరోపించారు.

పేదలందరికీ 100 గజాలు ఇవ్వలేని ప్రభుత్వం ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అవుతుంటే చోద్యం చూస్తున్నారని విమర్శించారు, అనంతరం నేతలు జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు, వెంటనే విచారణ జరిపి పేదలందరికీ న్యాయం చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎం.జ్యోతి, కారం పుల్లయ్య, రేపాకుల శ్రీనివాస్, కొండపల్లి శ్రీధర్, గుగులోత్ ధర్మ, భూక్యా రమేష్, యలమంచిలి వంశీకృష్ణ, ఎంవి అప్పారావు, సరియం కోటేశ్వరరావు, ఎస్ ఏ నబి, సరియం రాజమ్మ, కాలంగి హరిక్రిష్ణ, బి వీరభద్రం, పవన్, ముత్తయ్య, బి చిరంజీవి, దొడ్డ రవికుమార్, వీర్ల రమేష్, యాసా నరేష్, రహీం, బత్తుల వెంకటేశ్వర్లు, దొడ్డ లక్ష్మీ నారాయణ, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన.. విజయం కథనం

## వైన్‌షాప్‌లో బ్రాండ్లు కరువు - బెల్ట్‌షాప్‌కి వెళ్తే మద్యం ప్రియుల జేబు చిల్లులు...

**చంద్రుగొండ సెప్టెంబర్ 21(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండల కేంద్రం లో రెండు వైన్ షాపులు సిండికేట్ గా మారాయి. వైన్ షాపులో మద్యం ప్రియులకు అవసరమైన బ్రాండ్ మందులు ఇవ్వకుండా బెల్ట్ షాప్‌కి వెళ్ళమని ఉచిత సలహాలు ఇస్తున్నారు. బుధవారం కె.ఎఫ్ బ్రాండ్ బీరు కావాలని అడిగిన కస్టమర్లలకు లేవని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో వైన్ షాప్ నిర్వాహకులకు, కస్టమర్ల మధ్య ఘర్షణ జరిగింది. ఘర్షణ కొట్లాటకు దారి తీసింది. ఇటీవల విజయం దినపత్రికలో గల్లీ(కో) బెల్టు దుకాణం అనే శీర్షికన వచ్చిన కథనం నేడు నిజమైంది. వివరాలు ఇలా ఉన్నాయి. బాలికుంట గ్రామానికి చెందిన ఆళ్ల రామదాస్ మరికొందరు కెఎఫ్ బీర్ లు కావాలని వైన్ షాప్ నిర్వాహకులను అడిగారు. షాప్ లో ఆ బ్రాండ్ లేవని బెల్టుషాపులు కి వెళ్ళమని వారు చెప్పడంతో బెల్ట్ షాప్ లో అధిక రేటు తీసుకుంటున్నారని మీరెందుకు అమ్మారని కస్టమర్లు ప్రశ్నించారు. దీనితో ఇరువురి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఆగ్రహం చెందిన కస్టమర్



ఆళ్ల రాందాస్ అక్కడ బైఠాయించారు. షాప్ నిర్వాహకులు సదరు రామదాసును చొక్కా బట్టి పైకి లేపి ఎందుకు ప్రయత్నించగా చొక్కా చినిగిపోయింది. అప్పుడు ఇరువురు తీవ్ర వాగ్వాదం చేసుకున్నారు. కే ఎఫ్ బీర్లు అడిగినందుకు తాను కర్రతో కొట్టారని రాందాస్ ఆరోపిస్తున్నారు. వైన్ షాప్ నిర్వాహకులపై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.



**వైన్ షాప్ కనుసన్నల్లోనే బెల్టుషాపులు**

చంద్రుగొండ వైన్ షాప్ ఆధ్వర్యంలో గ్రామాలలో గల్లీకో బెల్ట్ షాప్ ఏర్పాటు చేశారు. వైన్ షాప్ నుంచి మందు తీసుకెళ్లి రూ.బాటిల్ పై





బ్రాండ్ మేరకు రూ.20 నుంచి 40 వరకు మద్యం ప్రియుల నుంచి వసూలు చేయడంతో వారి జేబులకు చిల్లులు పడుతున్నాయి. వైన్ షాప్ కు కూతవేటు దూరంలోనే 2,3 బెల్టుషాపులు ఉన్నాయని మందు ప్రియులు బహిరంగ అంటున్నారు. వైన్ షాప్ సమయ పాలన పాటించకపోవడంతో మందు ప్రియులు అధికంగా బెల్టుషాపుల పైనే ఆధారపడవలసి వస్తుంది. వైన్ షాపులు లేని బ్రాండ్లు బెల్టు షాపుల్లో ఉండటం గమనార్హం. వైన్ షాప్ నిర్వాహకులు బెల్టు షాపుల్లో తమ సరుకై అమ్ముతున్నారు లేదో అని పర్యవేక్షిస్తున్నారు. బెల్టు షాపు బార్ షాపుల కనిపిస్తున్నాయి. బెల్టుషాపులు అధిక రేట్లు విక్రయాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మందు ప్రియులు కోరుతున్నారు.

**నిబంధనలకు విరుద్ధంగా బెల్టుషాపులు..**

వైన్ షాపుల ఏర్పాట్లపై ప్రభుత్వం విధించిన నిబంధనలు బెల్టు షాపులకు వర్తించడం లేదని మందు ప్రియులు ఆరోపిస్తున్నారు. గుడి, బడి సమీపంలో ఏర్పాటు చేయాలన్న నిబంధన బెల్టు షాపులకు వర్తించడం లేదు. ఈ విషయంలో ఎక్సైజ్ శాఖ అధికారులు తమకు ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని మందు ప్రియులు అంటున్నారు. గ్రామాలలో గుడి, బడి కి కూతవేటు దూరంలోనే బెల్ట్ షాపులు ఏర్పాటు చేయడం కొసమెరుపు. పలు గ్రామాలలో బెల్టుషాపులను లక్షల రూపాయలతో వెచ్చించి పాట పాడి అధిక రేట్లకు విక్రయిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. గ్రామాల్లో ఉన్న కిరాణా షాపులు,హొటల్ లో మందు విచ్చలవిడిగా నిత్యావసర సరుకుల విక్రయిస్తున్నారు.

**గ్రామాలలో క్షీణిస్తున్న శాంతిభద్రతలు...**

గ్రామాలలో గల్లీ కో బెల్ట్ షాప్ ఏర్పాటు చేయడంతో నిత్యం రాత్రి సమయాల్లో గొడవలు జరుగుతూ శాంతిభద్రతలు క్షీణించి పోతున్నాయి. మహిళలు బయటకు వచ్చేందుకు ఇబ్బంది పడాల్సి వస్తుంది. గ్రామాలలో మద్యం అందుబాటులో ఉండడంతో మందు ప్రియులు అధికమవుతున్నారు. దీంతో తరచూ గొడవలకు దారి తీస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకొని బెల్టు షాపులు అరికట్టాలని మహిళలు కోరుతున్నారు.



## స్కూల్ బిల్డింగ్ నిర్మాణం

# పటిష్టంగా చేపట్టాలి

**పాఠశాల గోడలను పరిశీలించిన సిపిఐ బృందం**

**అధికారం ఉందని పిల్లల జీవితంతో ఆడుకోవద్దు**

**కాంట్రాక్టర్ అధికారపార్టీ వ్యక్తి కావడం వాళ్లే ఇంజనీర్, అధికారుల వత్తాసు**

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 21(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాకలో “మన ఊరు మన బడి” కార్యక్రమంలో రెండు పాత బిల్డింగు కూల్చి వాటి స్థానంలో కొత్త బిల్డింగుకు ఎస్ఎంసి తీర్మానం చేయగా అధికార పార్టీ వక్తే భవన నిర్మాణా కాంట్రాక్ట దక్కించుకొని,అధికారం లో వున్నాం ఎవరు ప్రశ్నిస్తారులే అని తాన ఇష్టానురాజ్యంగా పాత గోడల పైనే కొత్త నిర్మాణం చేస్తూ ఎవరైనా అడిగితే మీరు ఎవరికీ చెప్పుకుంటారో చెప్పుకోండి నేను అట్లాగే కడతాను మాది అధికార పార్టీ ఎవరు ఏమి చేయలేరు తన ఇష్టం వచ్చినట్లుగా నిర్మాణం చేస్తున్నాడు. స్కూలు పిల్లల తల్లిదండ్రులు ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ విషయం బుధవారం సిపిఐ బృందం పాఠశాల గోడలను చూడగా పాత గోడలు కూడా చాలా కాలం క్రితం నిర్మాణం చేసి అంతా ఇసుక మట్టితోనే ఉన్నవి వాటిపైన మరల గోడలు కట్టడం మంచిది కాదు అని సిపిఐ పార్టీ హెచ్చరించింది. వెంటనే పై అధికారులు ఈ స్కూలు పరిశీలించి మంచి నాణ్యతగా కట్టించేలా చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ కోరింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పేరాల శ్రీనివాసరావు,ఏఐటీయూసీ అధ్యక్షులు ఎండి సాజిద్, ఏఐవైఎఫ్ నాయకులు జహిరు తదితరులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

**ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు**

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 21 (విజయం న్యూస్):** తిరుమలాయ పాలెం మండలంలోని మాదిరిపురం గ్రామం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది ఈ ప్రమాదంలో ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనంలో ఢీకొనడంతో చంద్రు తండా గ్రామానికి చెందిన వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందగా మరో మరో వ్యక్తి గోల్ తండా కు చెందినవాడని మరో బైక్ పై వస్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో 108 అంబులెన్స్ లో ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించామన్నారు.



## గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చేసిన చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 21 (విజయం న్యూస్):** సిడిపిఓ ఆధ్వర్యంలో పోషణ మాసం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చేసిన చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణ 19వ వార్డు మేదర బస్తీలో పోషణ మాసం సెప్టెంబర్ 1 నుండి 30వ తేదీ వరకు నిర్వహించు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కొత్తగూడెం మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి పాల్గొని గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిడిపిఓ ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లు ఆయాలు గర్భిణీ స్త్రీలకు తల్లిదండ్రుల కంటే ఎక్కువగా శ్రద్ధ తీసుకొని గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పరిస్థితి ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారికి సరైన పోషక ఆహారాన్ని అందిస్తున్నరాన్నరు. అంగన్వాడి సిబ్బందిని అభినందించారు, ఈ కార్యక్రమంలో సిడిపిఓ లెనిన్, సూపర్వైజర్ రమాదేవి, 19 వ వార్డు కౌన్సిలర్లు బండి నరసింహా, మాద సత్యవతి, ఉమ్మడిల్లి కళ్యాణి, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాకు బతుకమ్మ సారెలొచ్చాయి..

- **చీరలు పంపిణీ చేయనున్న మంత్రి అజయ్**
- **పంపిణీ కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలి: మంత్రి పువ్వాడ అజయ్ ఆదేశం**



**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 21(విజయంన్యూస్):** తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవ పండుగైన బతుకమ్మ పండుగకు సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో రాష్ట్రం ఆడబిడ్డలకు అందించే బతుకమ్మ చీరెలు పంపిణీకి సిద్ధమయ్యాయి. ఖమ్మం జిల్లాలో 18 ఏండ్లు నిండిన మహిళలు 5,03,668 మంది ఉండగా ఇప్పటి వరకు జిల్లాకు 3,03,000 చీరెలు వచ్చాయి. మిగతా చీరెలు రెండు రోజుల్లో రానున్నాయి. జిల్లా వ్యాప్తంగా చీరెల పంపిణీకి సిద్ధం చేశారు. ఇందుకు సంబంధించిన పంపిణీ ఏర్పాట్లను ఖమ్మం జిల్లాలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాల



మేరకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. గురువారం ఈ పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించనున్నారు. బతుకమ్మ చీరల పంపిణీని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అధికారులను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. 18 ఏండ్లు పైబడి తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి మహిళకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయాలని మంత్రి అజయ్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్టంలోని నేతన్నలకు చేయూతని వ్వడంతో పాటు, ఆడబిడ్డలకు ప్రేమపూర్వక చిరుకానుక ఇవ్వాలన్న ఉధాత్తమైన ఉభయతారక లక్ష్యంతో సీఎం కేసిఆర్ ఈ కార్యక్రమాన్ని 2017లో ప్రారంభించినట్టు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం సైతం సూమారు కోటి బతుకమ్మ చీరలను పంపిణి చేయనున్నట్లు ఈ ఏడాది గతంలో కన్నా మరిన్ని ఎక్కువ డిజైన్లు, రంగుల, వైరైటీల్లో ఈ చీరలను తెలంగాణ టెక్స్టైల్ శాఖ తయారు చేసిం దన్నారు. నేతన్నలకు గౌరవ ప్రదమైన ఉపాది కల్పిస్తున్న ఈ బతుకమ్మ చీరల ప్రాజెక్టు కొరకు మొత్తం రూ. 339.73 కోట్లను తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేసిందని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.

**బతుకమ్మ చీరెలను గోదాంలో భద్రపరిచిన అధికారులు**

ఖమ్మం జిల్లాకు వచ్చిన బతుకమ్మ చీరలను ఖమ్మ గోదాంలో భద్రపరి చారు. ఈ మేరకు ఆ చీరలను జిల్లా జాయింట్ కలెక్టర్ మదుసూదన్, డీఆర్డీఏ పీడీ విద్యాచందన పరిశీలించారు. బతుకమ్మ చీరల పంపిణీ కోసం అన్ని రకాల చీరలు ఖమ్మం జిల్లాకు చేరినట్లు అదనప కలెక్టర్ మదుసూదన్ అన్నారు. ఖమ్మం గోడౌన్ చేరుకున్న చీరలను అదనపు కలెక్టర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విద్యాచందనతో కలిసి బుధవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 18 సంవత్సరాలు దాటి బతుకమ్మ చీరలు తీసుకోవడానికి అర్హత కలిగిన 5,03, 368 మంది మహిళలు ఉన్నట్లు తెలిపారు. జిల్లాకు ఇప్పటివరకు 3.03లక్షల చీరలు గోడౌన్ కు రావడం జరిగిందని, వీటిని 20 మండలాలకు కార్పొరేషన్కు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. గురువారం నుంచి పంపిణి చేస్తున్నట్లు తెలిపారు.

# పేదల ఆశాకిరణం నామ

- **నామ సేవలు భవిష్యత్ తరాలకు ఆదర్శం**
- **నామను ఆశీర్వదించి కాపాడుకోవాలి**
- **వేలాది మందికి ఆర్థిక భరోసా**
- **ఎంపి నామ క్యాంప్ ఆఫీస్‌లో 65 మందికి రూ.29.69 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం**



**ఖమ్మం, సెప్టెంబర్ 21:** ఎంపీ నామ పేదల పాలిట ఆశాకిరణమని డీసీసీబీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం పేర్కొన్నారు. ఎంపీ నామ నాగేశ్వరరావు సిఫార్స్‌తో అశ్వారావుపేట, మధిర నియోజక వర్గాలకు చెందిన 65 మందికి మంజూరైన రూ. 29,69,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో రైతు బంధు జిల్లా సమన్వయ సమితి కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, డీసీసీబీ ఉపాధ్యక్షులు దొండపాటి వెంకటేశ్వరరావు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్లు కొత్తూరు ఉమామహేశ్వరరావు, దిండిగల రాజేందర్ తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ నామ సేవలు అద్భుతమని, భవిష్యత్ తరాలకు ఆదర్శమని తెలిపారు ఆయన్ని ప్రతి పేద కుటుంబం జీవితాంతం గుర్తుంచుకోవాన్నారు. నామ క్యాంప్ కార్యాలయంలో ప్రతి రోజు పండుగ వాతావరణం ఉంటుందని, ప్రతి రోజూ ఏదో ఒక మండలానికి చెందిన పేదలకు సీఎంఆర్ఎఫ్ సాయం అందజేస్తూనే ఉంటారని అన్నారు. ఇప్పటికే వేలాది మందికి నామ సిఫార్స్ తో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందించడం గొప్ప విషయమని అన్నారు. నామ సేవలను గుర్తుంచుకుని, ఆయన్ని ఆశీర్వ దించి, గుండెల్లో పెట్టుకుని, కాపాడుకోవాలన్నారు. తన తల్లిదండ్రుల నాటి నుంచి సేవలకు పెట్టింది పేరు నామ కుటుంబమని అన్నారు. వారి వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని, రాజకీయాలకతీతంగా నామ పేదలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నారని అన్నారు. నామ ముత్తయ్య ట్రస్ట్ పెట్టి పెద్ద ఎత్తున ఊరూరా మంచినీళ్లు అందించిన చరిత్ర నామాది అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రైతు బంధు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా నామ ముందుకు పోతున్నారని అన్నారు. ఎవరి రికమండేషన్ లేకుండా, పార్టీతో పని లేకుండా నామ పేదలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక భరోసా కల్పించడం ముదాహమని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయన్నారు. పుట్టిన చిన్న పిల్లవాని దగ్గర నుంచి చనిపోయే వ్యక్తి వరకు ఏదో లబ్ధి చేకూరుస్తున్న ఘనత ఒక్క కేసీఆర్ కే దక్కుతుందన్నారు. మోదీ సొంత రాష్ట్రం గుజరాత్, కాంగ్రెస్ అధికారంలో ఉన్న చత్తీఘడ్‌లో సైతం కేవలం రూ.600 పెన్షన్ ఇస్తున్నా రని, కానీ తెలంగాణ ప్రభుత్వం రూ.2వేల పెన్షన్ ఇస్తూ చరిత్రను తిరగరాసిందని అన్నారు. అందుకే అందరికీ ఏదో రూపంలో మంచి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ను మూడో సారి కూడా గెలిపించుకుని, కేసీఆర్ కు మద్దతుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల గ్రంథాలయ సంస్థ ఛైర్మన్లు కొత్తూరు ఉమామహేశ్వరరావు, దిండిగల రాజేందర్, ముదిగొండ ఎంపిపి సామినేని హరిప్రసాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్, ముదిగొండ, చంద్రుగొండ మండల పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, దారా వెంకటేశ్వరరావు (బాబు), టెలికాం అడ్వ యిజరీ కమిటీ సభ్యులు ఉప్పునూతల నాగేశ్వరరావు, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు పోట్ల ప్రసాద్, మంకెన రమేశ్, కొత్తగూడెం పీఏసీ వైస్ ఛైర్మన్ కూచిపూడి జగన్, గుంపెన సొసైటీ వైస్ ఛైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, పార్టీ నాయకులు కనకమేడల సత్య నారాయణ, తన్నీరు రవికుమార్, బంకా మల్లయ్య, చంద్రుగొండ మండల కార్యదర్శి ఉప్పతల ఏడుకొండలు, నాయకులు ఉన్నం నాగరాజు నత్తి నాగేశ్వరరావు, వంకాయలపాటి వెంకటనారాయణ, మందా అనిల్, బీసీ సంఘం నాయకులు భూపతి శ్రీనివాసరావు, నామ సేవా సమితి నాయకులు రాజేశ్,చీకటి రాంబాబు కృష్ణప్రసాద్, హరీష్, భరత్, టీఆర్ఎస్యు జిల్లా నాయకులు షేక్ బాజీబాబు తదితరులు పాల్గొన్నారు.



## కల్యాణలక్ష్మి మరియు షాదిముబారక్ చెక్కులు పంపిణీ చేసిన వైరా శాసన సభ్యులు రాములు నాయక్

**వైరా సెప్టెంబర్ 21 (విజయం న్యూస్):** వైరా పట్టణ మరియు వైరా రూరల్ మండలానికి సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మరియు కళ్యాణ్ లక్ష్మి మరియు షాదిముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం వైరా మండల తాసిల్దార్ శ్రీమతి అరుణ అధ్యక్షతన వైరా శాసనసభ్యులు లావుడియ రాముల నాయక్ చేతుల మీదుగా %చీమా% గార్డెన్‌లో పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ వైరా మార్కెట్ చైర్మన్ బీడీ కే రత్నం మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు ఎంపీపీ వేల్పుల పావని జడ్పిటిసి నంబూరి కనకదుర్గ జడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్ మహమ్మద్  జిల్లా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావ్ వైరా మున్సిపల్ కమిషనర్ మరియు ఎంపీడీవో వెంకటపతి రాజు వైరా పట్టణ మరియు రూరల్ అధ్యక్షులు దార్న రాజశేఖర్ బాణాల వెంకటేశ్వరరావు మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ మిట్టపల్లి నాగేశ్వరరావు జిల్లా నాయకులు విశ్వేశ్వరరావు జిల్లా నాయకులు పసుపులేటి మోహన్రావు పట్టణ నాయకులు మోటపోతుల సురేష్ ఎదునూరి శ్రీను కర్నాటి హనుమంతరావు మరికంటి శివ మండల యువజన విభాగం అధ్యక్షులు జవ్వాసి నాగరాజు యువజన నాయకులు చల్లా సతీష్, మండల కార్యదర్శి రత్నరాజు తడికమల్ల నాగేశ్వరరావు,వివిధ గ్రామాల సర్పంచులు స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు వివిధ గ్రామాల ప్రజలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గ్రూప్- 1 పరీక్షకు ఏర్పాట్లు చేయాలి: కలెక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 21 (విజయం న్యూస్):** అక్టోబర్ 16వ తేదీన గ్రూప్-1 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, విద్య, వైద్య, పంచాయతీరాజ్ ,మిషన్ భగీరథ అధికారులతో కలెక్టరేట్ లో సమావేశమయ్యారు. గ్రూప్-1 పరీక్ష నిర్వహణపై చర్చించారు. కొత్తగూడెం 10, పాల్వంచలో 7, లక్ష్మీదేవిపల్లిలో 5 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వీటిలో 11 ప్రభుత్వ విద్యాలయాలు, మరో 11 ప్రైవేట్ విద్యాలయాలు ఉన్నాయన్నారు 9018 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపివో రామకాంత్,



వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ దయానంద స్వామి, డీఈవో సోమశేఖర్ శర్మ, ఇంటర్మీడియట్ అధికారి సులోచన రాణి, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, డిఆర్వో అశోక్ చక్రవర్తి, మున్సిపల్ కమిషనర్లు నవీన్, శ్రీకాంత్, తాహాసిల్దార్లు రామకృష్ణ, నాగరాజు, రంగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమానికి PDSU సంపూర్ణ మద్దతు "మాగి రాకేష్"

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 21 (విజయం న్యూస్):** తిరుమలయ పాలెం మండల కేంద్రంలో బుధవారం ఉన్నత పాఠశాలలో యూనివర్సిటీలో  400% పెంచిన కోర్స్ ఫీజులను వెనక్కి తీసుకోవాలి ఫీజుల



పెరుగుదలకు దోహదపడే న్యూ ఎడ్యుకేషన్ పాలసీ 2020 ను రద్దు చేయాలి అలహాబాద్ యూనివర్సిటీలో పెంచిన ఫీజులను వెనక్కి తీసుకోవాలని ఆ యూనివర్సిటీ విద్యార్థులు చేస్తున్న ఉద్యమానికి ఈరోజు తిరుమలాయపాలెం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులతో సదస్సు నిర్వహించారు.

పాలేరు డివిజన్ కార్యదర్శి మాగి రాకేష్ మాట్లాడుతూ ఒకేసారి 400% ఫీజులను పెంచడం ఈ దేశంలో బడుగు బలహీన వర్గాల విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేయడమే గతంలో బిఏ కోర్సు రూ.975 ఉండగా ఇప్పుడు రూ.3701కి, బీకాం రూ.3901కి, బిఎస్‌సి రూ.4151కి, బీటెక్ రూ.5151కి, ఎంఏ రూ.4651కి, ఎమ్మెస్సీ రూ.6000కి, ఎల్.ఎల్.బి రూ.4651కి  పెంచారు. ఇలా ప్రతి కోర్స్ కు ఉన్న ఫీజులో 400 శాతం రెట్టింపు చేసి ప్రస్తుతం విద్యార్థుల దగ్గర వసూలు చేస్తున్నారు. ఈ అధిక ఫీజులను నిరసిస్తూ విద్యార్థులు అలహాబాద్ యూనివర్సిటీలో 15 రోజుల నుండి ఆందోళన, ధర్నాలు,ప్రదర్శనలు చేస్తున్నారు 6గురు విద్యార్థులు ఆమరణ నిరాహార దీక్షలు చేపట్టారు పెంచిన ఫీజులు వెనక్కి తీసుకోవాలని ఒక విద్యార్థి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు అధిక ధరలతో మా తల్లిదండ్రులు,అధిక ఫీజులతో మేము ఎలా బతకాలని, ఫీజులు కట్టలేమని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు యూనివర్సిటీ అధికారులను  నిలదీస్తున్నారు బడుగు, బలహీన, వర్గాల  విద్యార్థులపై భారీ మొత్తంలో ఫీజులను పెంచడం అన్యాయమని  విద్యార్థులకు ఫీజులను పెంచి, వారిని ఉన్నత విద్యకు దూరం చేయడమేనని ప్రశ్నిస్తున్నాం నూతన జాతీయ విద్యా విధానం 2020 లో భాగంగా కొత్త కోర్సులను ప్రవేశపెడుతున్నామని అందులో భాగంగానే యూనివర్సిటీ కోర్స్ ఫీజులను పెంచిందని, కాబట్టి నూతన జాతీయ విద్యా విధానాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అలహాబాద్ యూనివర్సిటీలో పెంచిన ఫీజులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాము అలహాబాద్ యూనివర్సిటీ విద్యార్థులకు ఉద్యమ జేజేలు తెలియజేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో లెనిన్, గణేష్, గోపి, మహేష్. ఏక స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధుల వివరాలను వెల్లడించాలి

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 21 (విజయం న్యూస్):** తిరుమలాయ పాలెం మండలంలో బుధవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణలో తెరాస పాలనా వైఫల్యాలు, నిధులు దారి మల్లింపు, సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో అమలు అవుతున్న తీరు అభివృద్ధి



పనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధుల కేటాయింపులపై ప్రజల కు వాస్తవాలను తెలపాలని తెలంగాణ వ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో గ్రామ స్థాయి నుండి మండలం స్థాయి వరకు ఆర్.టి.ఐ 2005 చట్టం ప్రకారం సమాచారం కోరుతున్నట్టు బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు పాలేరు నియోజకవర్గం పరిధిలో తిరుమలయపాలెం మండలంలో సహచర బీజేపీ మండలం నాయకులతో కలసి ఎంపీడీఓ, వ్యవసాయ కార్యాలయం ను సందర్శించి మాట్లాడుతూ, కెసిఆర్ ప్రభుత్వం అన్ని సంక్షేమ వాగ్దానాలు విస్మరించి కేంద్ర నిధులు దుర్వినియోగం చేస్తూ బూటకపు మాటలతో కాలయాపన చేస్తున్నదని ఈ నేపథ్యంలో ప్రజల తరుపున క్షేత్ర స్థాయి వాస్తవాలు బట్ట బయలు చేయడానికి బీజేపీ ఆధ్వర్యంలో సమాచార సేకరణ ఉద్యమాన్ని చేపట్టామని, అధికారులు పార్టీ ప్రజా ప్రయోజనం కోసం అడిగిన సమాచారాన్ని తెలియ చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెళ్లపల్లి నరేందర్ రావు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ సంతోష్ రెడ్డి, బీజేపీ మండలం అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్,  జిల్లా కార్యవర్గ సభ్యులు నూకల రామ్మోహన్ రెడ్డి,మండలం ప్రధాన కార్యదర్శులు నల్లగట్టు శ్రీనివాస్, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికుల ఆగ్రహం.. పట్టించుకోని సింగరేణి...

- కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెకు సింగరేణి కార్మికుల సంఘీభావం.
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం సత్వరమే సమస్యల పరిష్కరించాలనీ డిమాండ్.

**మణుగూరు సెప్టెంబర్ 21 (విజయం న్యూస్):** వేతన పెంపు దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సింగరేణి  కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గత 13 రోజులుగా సింగరేణి వ్యాప్తంగా




నిరవధిక సమ్మె ఉధృతంగా కొన  సాగుతున్న నేపథ్యంలో ఏరియా సింగరేణి అఖిలపక్ష కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం నాడు ఏరియాలోని ఓసి 2 ,కొండాపురం సి ఎస్ పి లలో సింగరేణి కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులకు తమ మద్దతు ప్రకటించారు  ఈ సందర్భంగా సింగరేణి జేఏసీ నాయకులు మాట్లాడారు వేతన పెంపు దీర్ఘకాలిక పెండింగ్ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గత 13 రోజులుగా సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్ట్ కార్మికులు సమ్మె చేస్తుంటే అటు రాష్ట్ర ప్రభుత్వం గానీ ఇటు సింగరేణి యాజమాన్యం కానీ స్పందించకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు .ఇప్పటికే క్యాంటీన్ లు బంద్ కావటంతో అల్పాహారానికి ఇబ్బంది అవుతోందని పారిశుధ్యం లేక కాలనీలు కంపు కొడుతున్నాయని, ఉద్యానవన  కార్మికుల సమ్మెతో పార్కులు పాడైపోతున్నాయని, రైల్వే కాంటాక్ట్ కార్మికులు భారీ యంత్రాల కాంట్రాక్ట్ కార్మికులు, సివిల్, రోడ్స్ క్లీనింగ్, లోడింగ్ అన్ లోడింగ్ అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు సమ్మెలో పాల్గొనడంతో ఉత్పత్తి ఉత్పాదకతతో పాటు అన్ని విధాలుగా పర్మినెంట్ కార్మికులు కూడా ఇబ్బంది పడుతున్నారని దీంతోపాటు తమతో పని చేసే చిరుద్యోగులు ఇన్ని రోజుల నుండి సమ్మె చేస్తుంటే తమకు కూడా అంతగా మంచిది అనిపించడం లేదని కార్మిక శాఖ అధికారుల  సమక్షంలో చేసుకున్న వ్రాత పూర్వక ఒప్పందాన్ని అమలు చేయడానికి యాజమాన్యానికి ఇబ్బంది ఏమిటని వారు ప్రశ్నించారు ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం స్పందించి గురువారం హైదరాబాదులో జరిగే చర్చల్లో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో  ఏఐటీయూసీ నాయకులు వై రామ్ గోపాల్, ఐ ఎన్ టి యు సి నాయకులు వెలగపల్లి జాన్, సిఐటియు నాయకులు వల్లూరి వెంకటరత్నం, ఐ ఎఫ్ టి యు నాయకులు నా సర్ పాషా, నాయకులు మేకల ఈశ్వర్, నజీరుద్దీన్ బాబా , రహీం పాషా,శ్రీనివాస్, వెంకట నరసయ్య, శెట్టి, నరేష్,సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, ఏ మంగీ లాల్, సంతోష్, సాధన పల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు ఆసక్తి గల వారు సంప్రదించగలరు.
ఖాళీల వివరాలు
కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం రూరల్, లక్ష్మీదేవిపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, పాల్వంచ టౌన్, పాల్వంచ రూరల్, దమ్మపేట, భద్రాచలం టౌన్, భద్రాచలం రూరల్, దుమ్ముగూడెం, చర్ల, పినపాక, కరకగూడెం, ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్,
నియోజకవర్గ ఇన్‌చార్జులు:
కొత్తగూడెం,భద్రాచలం, ఇల్లందు
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565, 9010423030.